సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 12 నవంబర్ 2023 పేజీలు 8

# బీసీల సీట్లను కోట్లకు అమ్ముకొని

# అగ్రవర్ణాలకు కట్టబెట్టిన కాంగ్రెస్







### కాంగ్రెస్ అహంకారానికి అడ్డూ అదపు లేదు

### రైతులను అవమానించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

### కామారెడ్డిలో ఖాళీ కుర్చీలను

### ఉద్దేశించి ప్రసంగించిన రేవంత

### గోసంగి కుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్, నవంబర్ 11( సూర్యాన్యూస్) బీసీల సీట్లను కోట్లకు అమ్ముకొని అగ్రవర్ణాలకు కాంగ్రెస్ పార్టీ టికెట్లను కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీట్లు అమ్ముకొని రేవంత్ రెడ్డి పేరును రేటెంత రెడ్డిగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అహంకారానికి అడ్డూ అదపు లేకుండా పోతుందని, రైతులను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కామారెడ్డిలో ఖాళీ కుర్చీలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ప్రసంగించారని చెప్పారు. కాంగ్రెస్ పాలనపై కర్నాటక ప్రజలు దుమ్మెత్తిపోస్తుంటే ఆ సీఎం ఇక్కడికొచ్చి ఏవేవో చెబుతున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యి రికార్డు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ లో జరిగిన గోసంగి కుల ఆత్మీయ సమ్మేళనంలో కల్వకుంట్ల కవిత పాల్గొని కవిత ప్రసంగించారు.

సీట్లు అమ్ముకొని రేవంత్ రెడ్డి పేరును రేటెంత రెడ్డిగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్న 8 జనరల్ సీట్లకు గానూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు నాలుగు సీట్లు ఇచ్చిందని, ఈ సారి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని తెలిపారు. బీసీల సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకొని మొత్తానికి మొత్తం కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాలకు అప్పగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క సీటు బీసీలకు ఇవ్వని జిల్లాకు వచ్చి బీసీ డిక్లరేషన్ చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రైతు బంధును రైతులకు వేస్తున్న బిచ్చం అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల అహంకారానికి అడ్డూ అదుపు లేకుండా పోతుందని, అధికారంలో లేనప్పుడే ఇంత అహంకారాన్ని ప్రదర్శిస్తుంటే ఇక పొరపాటున అధికారంలోకి వస్తే ఆ పార్టీ నేతల పనులు ఎలా ఉంటాయో ఆలోచించలని కోరారు.రేవంత్ రెడ్డి కామారెడ్డికి వచ్చి కాలుదువ్వుతున్నారని విమర్శించారు. “కేసీఆర్ సీఎం కాబట్టి రకరకాల వ్యూహాల వల్ల రెండు సీట్లలో పోటీ చేస్తున్నారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లగా సీఎం కేసీఆర్ ను చూసి బీజేపీ నేత ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి రేవంత్ రెడ్డి రెండు చోట్ల పోటీకి దిగారు. వారికి వాతలు మిగులుతాయి కానీ ఫలితం మాత్రం రాదు” అని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి కామారెడ్డికి వచ్చి ఖాళీ కుర్చీలను ఉద్దేశించి ప్రసంగించారని ఎద్దేవా

మిగతా 2వ పేజీ లో...

# ఎన్నికల నియమావళి అమలుకు పకడ్బందీ చర్యలు : కలెక్టర్

### నోడల్ అధికారులతో సమావేశమైన

### ఎన్నికల సాధారణ పరిశీలకులు





నిజామాబాద్, నవంబర్ 11(సూర్య న్యూస్) : ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని, నోడల్ అధికారుల పర్యవేక్షణలో సంబంధిత కమిటీల ద్వారా నిరంతర పరిశీలన జరిపిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు గౌతమ్ సింగ్, సుబ్రా చక్రవర్తి, లలిత్ నారాయణ సింగ్ సందు, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రుతురాజ్ లు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నోడల్ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు చేపట్టిన చర్యల గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని నాలుగు పోలింగ్ కేంద్రాలు రాజన్నసిరిసిల్ల జిల్లాలోకి వస్తాయని, నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ పరిధిలోని గుడిలింగాపూర్ గ్రామంలో ఓటర్ల సౌకర్యార్థం ఈసారి కొత్తగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 36 మండలాలు ఉన్నాయని, 1549 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో పోలీసులు, ఎక్సయిజ్ శాఖల ద్వారా రూ. కోటీ 85 వేల విలువ చేసే అక్రమ మద్యం నిల్వలను

మిగతా 2వ పేజీ లో...

## ఎంసిఎంసి కేంద్రాన్ని సందర్శించిన వ్యయ పరిశీలకులు





నిజామాబాద్, నవంబర్ 11 (సూర్య న్యూస్) రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు చిన్మయ్ పాటిల్ ప్రభాకర్ (ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీస్), తాన్యా సింగ్ (ఐ.ఏ%ఉ%ఏఎస్) శనివారం పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అంతకుముందు అబ్జర్వర్లు ఐ.డి.ఓ.సిలో నెలకొల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ల వెంట అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, ఎంసిఎంసి కమిటీ సభ్య కార్యదర్శి ఎన్.పద్మశ్రీ, నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

# సావెల్ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక.




బాల్కొండ ,నవంబర్ 11(సూర్య న్యూస్)మెండోర మండలం సావెల్ గ్రామ సర్పంచ్ నేల్ల లావణ్య- లింగన్న ఈరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

వారితో పాటు ఒడ్డెం నడ్పన్న, గొల్ల బక్కన్న, రత్నపురం సంటన్న మరికొంత చేరడం జరిగింది.వారందరికీ కండువా కప్పి ముత్యాల సునీల్ కుమార్ గారు పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, సుమో రాజేశ్వర్, ఆరేపల్లి మురళి, ఆరెపల్లి గంగాధర్, లక్ష్మణ్, కోడిచర్ల సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు

# బీసీల సీట్లను కోట్లకు అమ్ముకొని అగ్రవర్ణాలకు కట్టబెట్టిన కాంగ్రెస్

చేశారు. కర్నాటక ప్రజలు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తుంటే ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య తెలంగాణకు వచ్చి బీసీలకు అవి చేస్తామని ఇవి చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. కరెంటు లేక, సాగు నీళ్లు లేక, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలవ్వడం లేదని వివరించారు.సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించి మరోసారి బీఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకురాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు దక్షిణ భారత దేశంలో ఎవ్వరూ వరుసగా మూడో సారి ముఖ్యమంత్రి కాలేదని, సీఎం కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యి రికార్డు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

గోసంగి సామాజిక వర్గానికి చెందిన వారందరికీ దళితల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నీ పథకాల ప్రయోజనాలు అందుతాయని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా బీడీ కార్మికులకు సీఎం కేసీఆర్ పెన్షన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల తర్వాత కటాఫ్ డేట్ ను పొడిగించి అందరికీ పెన్షన్లు అందేలా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ప్రస్తుతం నెలకు వస్తున్న రూ. 2 వేల పెన్షన్ రానున్న ఐదేళ్లలో రూ. 5 వేలకు పెరుగుతుందని, ఎన్నికలు పూర్తయిన వెంటనే రూ. 3 వేలకు చేరుతుందని వివరించారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రూ. 400 గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ. 1200 కు చేరిందని, పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి రూ. 400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో మూడు దయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉండేవని, ఇవాళ 104కు తీసుకుళ్లామని చెప్పారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషియన్ కిట్, మిషన్ భగీరథ వంటి పథకాల గురించి వివరించారు. ఇంటింటి నల్లా కనెక్షన్లు ఇచ్చి ఆడబిడ్డలను కష్టాల నుంచి బయటపడేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇవ్వకపోతే ప్రజలను ఓటే అడగమని గత ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ అన్నారని, అలా సవాలుగా తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఏం అనుకుంటున్నారన్నది చాలా ప్రభుత్వాలు మరిచిపోతాయని, కానీ సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు అన్ని సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరిస్తారని చెప్పరు.

కాంగ్రెస్ పార్టీల పాలన ఏలా ఉండే.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో పోల్చుకొని చూడాలని కోరారు. తాము యువకులకు జాబ్ మేళాలు నిర్వహించామని, ఐటీ పరిశ్రమలను నిజామాబాద్ కు తీసుకొచ్చిన ఘనత మన సీఎం కేసీఆర్ దని స్పష్టం చేశారు. ఎన్నికలు ఉన్నా లేకుండా ప్రజలు కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ విఠల్ రావు గారు కూడా పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళి అమలుకు పకడ్బందీ చర్యలు : కలెక్టర్

గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తూ రూ. 3.82 కోట్ల పైచిలుకు నగదును, రూ. 78 లక్షల విలువ చేసే బంగారం, వెండి, ఇతర వస్తువులను సీజ్ చేశాయని వివరించారు. పట్టుబడిన నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఐడిఓసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని, వారి వాహనాలకు అధునాతన పీటీజెడ్ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. అలాగే సరిహద్దున గల మహారాష్ట్ర నుండి మద్యం, ఇతర వస్తువులను జిల్లాకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సి.సి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజెషన్ పూర్తి చేసి నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చామని, పోలింగ్ సిబ్బందికి సైతం శిక్షణ తరగతులు నిర్వహించామని, మలివిడత ర్యాండమైజెషన్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయిస్తామని అన్నారు.7131 మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఈ నెల 18 న ఈవీఎంల రెండవ విడత ర్యాండమైజెషన్ చేపట్టి ఆ జాబితా ప్రకారంగా పోలింగ్ స్టేషన్లకు కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లు కేటాయిస్తామని, ఈ.సీ ఆదేశాలకు అనుగుణంగా 25 శాతం సీ.యూ, బీ.యూలు, 40 శాతం వివి.ప్యాట్లు అదనంగా (రిజర్వు) కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని ఆరు నియోజకవర్గాలకు గాను 128 మంది అభ్యర్థులు 230 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. 80 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లు, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగా ఓటర్లు జిల్లాలో 41499 మంది ఉండగా, వారిలో 2460 మంది ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు వారి ఇళ్లకు వెళ్లి ఓటింగ్ నిర్వహించేందుకు ఈ.సీ మార్గదర్శాలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అత్యవసర సర్వీసులకు చెందిన మరో 56 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు దరఖాస్తులు అందించారని వివరించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని పరిశీలకుల దృష్టికి తెచ్చారు. ఓటర్లను ప్రలోభపర్చే చర్యలను నిరోధించేందుకు వీలుగా జిల్లా సరిహద్దులలో నాలుగు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, మరో ఆరు అంతర్ జిల్లా చెక్ పోస్టులు నెలకొల్పి నిరంతరం తనిఖీలు జరిపిస్తున్నామని, ఇవే కాకుండా జిల్లా అంతటా డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వివరించారు. పొరుగున గల మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించి సరిహద్దు ప్రాంతం నుండి అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువులు రాకుండా కట్టడి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నియమిస్తున్నామని, సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. 1750 మంది స్థానిక పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండగా, మరో 1200 మంది అదనపు సిబ్బంది కావాలని కోరడం జరిగిందన్నారు. వీరితో పాటు నాలుగు కంపెనీల పారామిలిటరీ బలగాలను జిల్లాకు పంపిస్తున్నారని, ఇప్పటికే జిల్లాకు చేరుకున్న బీ.ఎస్.ఎఫ్, సీ.ఆర్.పీ.ఎఫ్ బలగాలతో ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహింపజేశామని సీ.పీ వివరించారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అయితే తక్షణమే స్పందించేందుకు వీలుగా క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూ.ఆర్.టీ), స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలను నిశితంగా పరిశీలిస్తూ, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షణ జరుపుతున్నామని, నియమావళిని అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు.

ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సెంటర్, కంట్రోల్ రూంలను సాధారణ పరిశీలకులు సందర్శించి పనితీరును పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటిని పరిశీలించారు. వీరి వెంట అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, అదనపు డీసీపీ జయరాం తదితరులు ఉన్నారు.

## ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన బిగాల మహేష్ ...

ఇందూర్, నవంబర్ 11 (సూర్య న్యూస్)41 మరియు 42వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్. ఆర్.ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ బిగాల మహేష్ నిర్వహించారు.బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్. ఆర్.ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ 41 మరియు 42 డివిజన్ ల లోని చంద్ర శేఖర్ కాలనీ, కంటేశ్వర్ లో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్,మాజీ మేయర్ ఆకుల సుజాత ,మాజీ కార్పొరేటర్ చాంగు బాయి,కెప్టెన్ శ్రీను,రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి,షేక్ అహ్మద్,పూర్ణ,జ్ఞానేశ్వర్, జింక అశోక్,మహబూబ్, ఎర్రం గంగధర్,అంతరెడ్డి దేవి,కొండపాక రాజేష్, గోపరి లక్ష్మణ్,హరి బాబు,చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్, కేటీఆర్ సభల సక్సెస్ తో పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజం

**-బీఆర్ఎస్ లోకి పెరిగిన వలసలు**

**-బెంబేలెత్తుతున్న ప్రత్యర్థులు**

**-ఆర్మూర్ లో "కారు" హాల్ చల్**

**-ఎన్నికల ప్రచారంలో ముందంజ**

**-హ్యాట్రిక్ గెలుపు దిశగా దూసు కెళ్లుతున్న జీవన్ రెడ్డి**

**ప్రతి గ్రామం లో సతీమణి రజిత రెడ్డి ప్రచారం**





నిజామాబాద్, నవంబర్ 11 (సూర్య న్యూస్)ఆర్మూర్ నియోజకవర్గాన్ని అగ్రపథంలో నిలిపిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రత్యర్థులను చిత్తు చేస్తున్న ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎత్తుగడలు, కేసీఆర్, కేటీఆర్ సభల సక్సెస్, కాంగ్రెస్, బీజేపీలలో నైరాశ్యం వెరసి బీఆర్ఎస్ పార్టీలో సరికొత్త జోష్ కనిపిస్తోంది. ఈనెల 3వ తేదీన ఆర్మూర్ లో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు, 9వ తేదీన బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా మంత్రి కేటీఆర్ పాల్గొన్న ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు తండోప తండాలుగా తరలిరావడంతో

పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజం కలిగించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ,బీజేపీల నుంచి బీఆర్ఎస్ లోకి వలసలు విపరీతంగా పెరిగాయి. వివిధ ప్రజా, కుల సంఘాలు కూడా జీవన్ రెడ్డికి ఏకపక్షంగా మద్దతు ప్రకటిస్తూ తీర్మానాలు చేస్తున్నాయి. ఈ పరిణామాలతో ప్రధాన ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు బెంబేలెత్తు తున్నాయి. ఆర్మూర్ లో హాల్ చల్ చేస్తున్న

"కారు" జోరును అడ్డుకునే మార్గం కనిపించక ప్రత్యర్థులు డీలాపడిపోయారు. ఇదిలావుండగా జీవన్ రెడ్డి వినూత్న రీతిలో ప్రజలకు మరింత చేరువయ్యే ఎత్తుగడలతో ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు. %ఎశ్రీఖ% సతీమణి రజిత రెడ్డి ప్రతీ రోజూ మూడు గ్రామాలలో ప్రజాఆశీర్వాద సభలు నిర్వహించడంతో పాటు గడపగడపకెళ్లి జీవన్ రెడ్డి ని మళ్లీ దీవించాలని అర్థిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ప్రజా ఆశీర్వాద సభ ద్వారా ఆ గ్రామానికి ఈ పదేళ్ళలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రగతి నివేదికలు ప్రజల ముందు పెడుతున్నారు. ఇన్ని పనులు చేసింది నిజమా?,కాదా?,ఇవి తెచ్చింది ఎవరు?,ఇచ్చింది ఎవరు? అని ప్రశ్నిస్తున్నారు. దీనికి ప్రజలు స్పందిస్తూ తమ గ్రామాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందింది నిజమని, ఈ అభివృద్ధి పథకాలు తెచ్చింది జీవనన్న, ఇచ్చింది కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తుండడం బీఆర్ఎస్ శ్రేణులను మరింత ఉత్తేజపరుస్తోంది. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కులాలకు జీవన్ రెడ్డి నిర్మించిన ఫంక్షన్ హాళ్లలో ఆయా కులాల ఆత్మీయ సమ్మేళనాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ జీవన్ రెడ్డికే మళ్లీ ఓట్లు వేస్తామని తీర్మానాలు చేస్తున్నారు. జీవన్ రెడ్డితో పాటు ఆయన సతీమణి రజితారెడ్డి కూడా అవిశ్రాంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ జీవన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని కోరుతున్నారు. వీరి ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడం ప్రత్యర్థులకు మింగుడు పడకుండా ఉంది. కాగా అంకాపూర్ లోని జీవన్ రెడ్డి నివాసంలో ప్రతీ రోజు పార్టీలోకి చేరికల జాతర సాగుతోంది.

హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకు పోతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున క్రేజ్ రావడానికి వెనుక పదేళ్లుగా ఆయన పడుతున్న శ్రమ ఉంది. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజు నుంచి ఇల్లు వాకిలి వదిలేసి నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గ అభివృద్ధికి ఇతోధికంగా నిధులు సాధించడంలో ఆయన సఫలీకృత మయ్యారు. ఇప్పటికే దాదాపు 3వేల కోట్ల రూపాయలతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు.

నియోజకవర్గంలో 62 వేల మందికి రూ.2016, రూ.4016 చొప్పున ఆసరా పెన్షన్లు అందుతున్నాయి. అయితే అర్హులైన వారందరికీ పెన్షన్లు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

62 వేల మందికి రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందుతోంది. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ చౌరస్తాలను సుందరీకరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా జీవన్ రెడ్డి అన్ని కులాలతో సఖ్యత గా ఉండడం ఆయనకు కలిసొచ్చింది. తనమన బేధం లేకుండా నియోజకవర్గంలోని అన్ని కులాలకు అవసరమైన భూములిచ్చి సంఘాల భవనాలు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేశారు.

ఆర్మూర్ పట్టణంలో వివిధ కులాలకు 17 ఫంక్షన్ హాళ్ల నిర్మాణం పూర్తి చేశారు. ముఖ్యంగా సిద్ధులగుట్ట కు రూ. 20కోట్లతో ఘాటు రోడ్డు వేయించడమే కాక సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. సిద్ధులగుట్టను దేశంలోనే అధ్భుతమైన శివాలయంగా, పర్యాటక స్థలంగా తీర్చి దిద్దడంలో జీవన్ రెడ్డి నిర్వహించిన పాత్ర ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచిపోయింది.

రూ. 120 కోట్లతో పంచగూడ వంతెన కట్టించి నిజామాబాద్-నిర్మల్ జిల్లాల మధ్య దూరం తగ్గించడం ద్వారా ప్రజల మనసు గెలుచుకున్నారు. నియోజకవర్గమంతా రూ. 500 కోట్లతో రోడ్లు వేయించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. ఆర్మూర్- నిజామాబాద్, నిజామాబాద్- మాక్లూర్ కు రోడ్లు, ఆర్టీసీ, ఆలూరు, వెల్మల్, నందిపేట్ సహా 11 బైపాస్ రోడ్ల నిర్మాణం, ఆర్మూర్ కు వంద పడకల ఆసుపత్రి సాధించడం, అనారోగ్యంతో బాధపడుతున్న 25వేల మందికి పైగా బాధితులకు మెరుగైన వైద్యం కోసం సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు చేయించడం, మరో అయిదు వేల మందికి ఎల్ వోసీ చెక్కులు ఇప్పించి వారి ప్రాణాలు కాపాడడం తన దగ్గరకు ఎవరైనా వచ్చి అడిగిన వెంటనే ప్రయివేటు ఆసుపత్రులలో డిస్కౌంట్ ఇప్పించడం,

ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్ గా మార్చడం,

కొత్తగా డొంకేశ్వర్, ఆలూరులను మండలాలుగా ఏర్పాటు చేయించడం వంటివి ప్రజల్లో జీవన్ రెడ్డి ఇమేజ్ పెరగడానికి దోహదపడ్డాయి. ఈ నేపథ్యంలో మంచి ఊపు మీదున్న బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి దూకుడును ఎలా అడ్డుకోవాలో వశపడక ఆయన ప్రత్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని పూర్తిగా నమ్మకత్వం ఉన్నానన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తా - అన్నపూర్ణమ్మ



భీమ్‌గల్,నవంబర్ 11( సూర్య న్యూస్)బాల్కొండ నియోజకవర్గంలో బీజేపీ జండా ఎగరేయడమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భీమ్‌గల్ మండలం జాగిర్యాల్ మరియు కుప్కల్ గ్రామాలలో ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, బాల్కొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ . ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ కుప్కల్, జాగిర్యాల గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి అనుచరులు బీజేపీ పార్టీకి చెందిన యువకులను బెదిరింపులకు గురిచేసారన్నారు. వారెన్ని బెదిరింపులకు గురిచేసిన బిజెపి యువకులు బయపడలేదన్నారు. రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ వస్తే ప్రతీ వ్యక్తికి న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా అని విమర్శించారు. బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను రూపుమాపాలంటే బాల్కొండలో తప్పకుండా బీజేపీ ని గెలిపించాలని కోరారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రతీ పనిలో 30 శాతం కమీషన్ తీసుకున్నాడని ఆరోపించారు . బాల్కొండలో బీజేపీ ని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు మరియు రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బాల్కొండలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇస్తే ఎప్పుడు చూడనంత అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కొత్తగా 400 లకే సిలిండర్ ఇస్తామని చెప్తున్నారని, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఇయ్యంది మళ్ళి గెలుస్తే ఇస్తామనడం పెద్ద భూటకమని, కెసిఆర్ అసమర్ధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. బాల్కొండలో బీజేపీని గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి పనులు చేస్కోవచ్చని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్కవత్రి గంగారాం, బీసీ నాయకులు కిషన్ బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, మండల అధ్యక్షులు మూలిగే మహిపాల్, అధికార ప్రతినిధి ర్యాడ రవిందర్ , పిల్లోళ్ల గంగస్వామి, సంజీవ్, రాజు, అరుణ్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ భీమ కల్పిస్తాం.



భీమ్‌గల్ ,నవంబర్11(సూర్య న్యూస్)కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 10 లక్షల ఆరోగ్యశ్రీ భీమ కల్పిస్తామని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా వేల్పూర్ మండలం కొత్తపల్లి, వాడి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు. గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తామని తెలిపారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీడిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందని మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 అందిస్తామని తెలిపారు.వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛను 4000 రూపాయలు అందిస్తామని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం మరియు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు.టిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని వందల కోట్ల రూపాయల అవినీతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రభుత్వం చేసిందని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి వలసలు

**ఆర్ఎస్ పార్టీలోకి జోరుగా పెరుగుతున్న వలసలు..**

**దర్పల్లి మండలం మైలరం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ బిజెపి పార్టీల యువకులు 100 మంది గులాబీ కండువా కప్పుకున్నరులికండువా కప్పి పార్టీకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన బాజిరెడ్డి గోవర్ధన్.**



నిజామాబాద్ టౌన్ ,నవంబర్ 10 (సూర్య న్యూస్) బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో మండల అధ్యక్షుల మహిపాల్ యాదవ్ మరియు రాజేందర్ , రమేష్ ఆధ్వర్యంలో యువకులు సభ్యులు 100 మంది, కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు చేరిన వారికి పార్టీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో పేదలెదుర్కొన్న కష్టాలు.. నేడు టీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలందరికీ తెలుసన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా అమలు కాని రైతుబంధు, దళితబంధు, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేస్తున్నాయన్నారు. ఈ పథకాలనే కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలందరి ఆదరణ పొందుతున్న బీఆర్ఎస్‌లో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, సొసైటీ చైర్మన్ రాజేందర్, సర్పంచ్ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేశ్వర్ సీనియర్ కార్యకర్త డాక్టర్ నందు, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 8 మరియు 27వ డివిజన్ ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే బిగాల

**నిజామాబాద్ నగర ప్రజల ధైర్యం బి.ఆర్.ఎస్ పార్టీ...**

**2014లో కారు గుర్తుకు వేసి అభివృద్ధి కి సహకారం అందించారు..**

**మరోసారి దీవించండి మరింత అభివృద్ధి చేస్తా...**



నిజామాబాద్,నవంబర్ 11 (సూర్య న్యూస్) నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల 8 మరియు 27వ డివిజన్ లలోని సీతారాం నగర్, సాయి నగర్, ఆనంద్ నగర్, మేథారి బస్తి, రేణుక నగర్ లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గౌ. ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ...

నిజామాబాద్ నగరం లో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం 9 ఏండ్లలో చేసి మీ ముందుంచాము.గత పాలకుల హయం లో నిర్లక్ష్యానికి గురైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతికన నిర్మించాము. ఎన్నికలు పూర్తయ్యాక 45కోట్లతో ప్రతి ఇంటికి ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఇస్తాము.2014 కి ముందు మంచి నీటి ఇబ్బంది ఉండేది.మిషన్ భగీరథ ద్వారా ప్రత్యేక పైప్ లైన్ నిర్మాణం చేసి ప్రతి ఇంటికి ప్రతి రోజు మంచి నీరు అందిస్తున్నాము. మరో సారి అధికారం లోకి వచ్చిన వెంటనే 24 గం.లు మంచి నీరు అందిస్తాము.మరణించిన వ్యక్తిని గౌరవంగా సాగనంపేందుకు అధునిక సదుపాయాలతో వైకుంఠ దామలు నిర్మించాము.మరోసారి ఆశీర్వదిస్తే నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లడం తో పాటు, రైతు బీమా తరహాలో 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ భీమా, 400 రూ.లకే వంట గ్యాస్ సిలిండర్, ఆసరా పెన్షన్లు 5000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూ.లు, అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్న బియ్యం ని అందిస్తామని తెలియచేస్తున్నాను.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పట్నం విక్రమ్ గౌడ్,వెల్డింగ్ నారాయణ,అక్బర్ హుస్సేన్, బి.ఆర్.ఎస్ నాయకులు అంబాదాస్, మెగా శ్రీను, పల్లికొండ అన్నయ్య, రంగు సీతారాం,మధు సుధన్,డి.గంగధర్,గరిపల్లి ప్రవీణ్,మచల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటు.... అభివృద్ధికి సహకారం



బాన్సువాడ టౌన్, నవంబర్ 11(సూర్య మేజర్‌న్యూస్): కారు గుర్తుకు ఓటేస్తేనే అభివృద్ధికి సహకారం అవుతుందని భారాసనేతలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 225 బూత్ పరిధి శ్రీరామ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారం సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమం పథకాల గురించి ఓటర్లకు వివరించడమే కాకుండా బాన్సువాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పోచారం వంటి నాయకులు అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఈ పది సంవత్సరాల్లో బాన్సువాడ శరవేగంతో అభివృద్ధి చెందిందన్నారు. పోచారం కృషి, పట్టుదలతోనే ఇది సాధ్యమైంది అభివృద్ధి ప్రధాత అయిన పోచారం కు ఓటు వేసి కృతజ్ఞతలు తెలుపలాని వారు ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, నాయకులు గురువినయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ కిరణ్, షాదిఖాన చైర్మన్ వహబ్, మీరాసెట్, వనం గంగాధర్, నర్సన్నచారి, దేవిప్రసాద్, భవానిప్రసాద్, దుశెట్టి రమేష్, కనుకుట్లరాజు, నార్లఉదయ్, యూత్‌సభ్యులు చరణ్, వంశీ, సాయి, భాను, లల్లు, కిషోర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా భారాస ప్రచారాలు



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 11(సూర్య మేజర్‌న్యూస్): ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో భారాస నేతలు ప్రచారంలో జోరు పెంచారు. బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఉదయం నుంచే పార్టీ నేతలు ప్రచారాలు గావిస్తున్నారు. ఒకవైపు ఆ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి నిత్యం ఐదు నుంచి 6 గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన కుమారులు సురేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి కూడా నియోజకవర్గం లోని గ్రామాలు పర్యటిస్తూ ప్రచారాలు చేస్తున్నారు. స్థానిక నేతలు ఆ పార్టీ సర్పంచులు, జడ్పీటీసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు ఇలా ఎవరికి వారే ప్రచారంలో నిమగ్నమైనారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారంనీ గెలిపించాలని కోరుతూ, తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం గురించి ఓటర్లకు వివరిస్తున్నారు. నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందాలంటే, శీనన్న లాంటి నాయకుడు ఉండాలనీ, ప్రతిపక్ష పార్టీ వాళ్ళ కల్లి బొల్లి మాటలు నమ్మవద్దని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలోని జరిగిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల గురించి ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బాన్సువాడ పట్టణంలో సైతం ఆ పార్టీ నేతలు జోరుగానే ప్రచారం చేస్తున్నారు. స్థానిక ప్రధాన నేతలు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, గురువినయ్ కుమార్, కృష్ణారెడ్డి పాత బాలకృష్ణ, ఎజాజ్, మోహన్‌నాయక్, తదితర నేతలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రచారం చేస్తున్నారు.

... ఓటరు ఎక్కడుంటే అక్కడికే

ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న నేతలు. ఓటరు ఎక్కడుంటే అక్కడికే చేరుకుంటున్నారు. ప్రచారం నిర్వహించే సమయంలో ఇంటి వద్ద ఓటర్లు లేకుంటే, వారు ఎక్కడున్నది తెలుసుకుని అక్కడికి చేరుకుంటున్నారు. టీ కొట్టు, పాన్ షాప్, లాండ్రీ షాప్, కిరాణా దుకాణం ఇలా ఓటర్ ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. ఓటర్లు ఏదైనా సమస్యలు చెప్తే సావధానంగా విని పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. ఈ ఎన్నికల్లో శ్రీనివాస్‌రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వడమే తమ లక్ష్యం అని నేతలు పేర్కొంటున్నారు.

# సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ అభ్యర్థి పూజలు



బాన్సువాడ టౌన్, నవంబర్ 11(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి శనివారం నియోజకవర్గంలోని నెమ్లి గ్రామంలో గల సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల్లో గెలవడానికి కావలసిన, శక్తి, మనోధైర్యాన్ని, ఇవ్వాల్సిందిగా భగవంతుడిని కోరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నేతలు కూనిపూరి రాజిరెడ్డి, మాసాని రవీందర్‌రెడ్డి, నందు పటేల్, వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ కి మద్దతు తెలిపిన:AISF.SFI.TVUV. TGVP.TSF నాయకులు



కంటేశ్వర్ నవంబర్ 11 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ కార్యాలయంలో శనివారం AISF.SFI.TVUV. TGVP.TSF నాయకులు రఘురాం.లాల్ సింగ్.అనిల్. భానుచందర్. జైతురాం.తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఎన్నికల్లో అర్బన్ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలి షబ్బీర్ కి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. మరో నెల రోజుల్లో తెలంగాణకు నియంత పాలన నుంచి స్వాతంత్రం రాబోతుందని అన్నారు.

నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ లక్షల రూపాయలు వెచ్చించి, కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని పరీక్షలు రాస్తే లీకేజీ పేరుతో రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లేదు స్కాలర్షిప్ లు లేవు నాణ్యతలేని మధ్యాహ్న భోజనంతో పిల్లల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.

డబ్బుల ద్వారా గెలవచ్చు అనుకున్న నాయకులను ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పాలని కోరారు. తనకు మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేశ వేణు, కార్పొరేటర్ గడుగు రోహిత్,రాంభూపాల్,పంచ రెడ్డి చరణ్,తాళ్ల విపుల్ గౌడ్. వరుణ్ కిర్లోస్కర్,దత్తాద్రి, సోహిల్,మహేష్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరిన 100 మంది యువకులు



ఇందూరు ,నవంబర్ 10 (సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం లోని ముబారక్ నగర్, తారకరాంనగర్ కు చెందిన సుమారు 100 యువకులు ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో కండువా కప్పి వారిని బి అర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వాని%శీ%చ్చారు. ఈ సందర్భంగా జగన్ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పేద వారి కోసం అందరికి ఉపయోగపడే పథకాలు ప్రవేశ పెట్టు ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటుందని అన్నారు.యువత చేడు మార్గంలకు వెళ్లకుండా కెసిఆర్ కిట్టు కూడా అందచేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక బి అర్ ఎస్ నాయకులు అనిల్,యువకులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలోని 37 డివిజన్ బీజేపీ కార్పొరేటర్,100 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరికలు..



కంటేశ్వర్ నవంబర్ 11 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలోని 37వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ శోభారాణి తన బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి తన వార్డ్ సభ్యులు 100 మంది మహిళలతో మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..అర్బన్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ,రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.ఈరోజు ఇంత పెద్ద మొత్తంలో ముక్కుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరడం నన్ను గెలిపించడానికి అందరూ ఏకతాటి పైకి రావడం చాలా గర్వంగా ఉందని,విరి ఆదరాభిమానాలు చూసి చివరి శ్వాస వరకు వీరి సేవలోనే ఉంటానని అన్నారు.కెసిఆర్ మీ మ్యానిఫెస్టోలో గ్యాస్ సిలిండర్ 400 రూపాయలు అన్నావు.వేరే రాష్ట్రాల్లో పెట్రోల్ డీజిల్ లపై రాష్ట్రాలు తగ్గిస్తున్న సుఖాన్ని నువ్వు కూడా తగ్గించు,ప్రజల్లో మార్పు వచ్చింది,నీ మాయ మాటలు కల్లి బొల్లి నాటకాలు వినడానికి ఎవరు కూడా ఇక్కడ సిద్ధంగా లేరు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది,ఆరు గ్యారెంటీ పథకాలు అందరికీ అందిస్తాం.బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం.అందరూ ఈ ఎన్నికలను ఒక యజ్ఞం గా తీసుకొని,అందరూ నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేశవ వేణు.జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ భాస్కర్, జావిద్ అక్రమ్,ఘుడుగు రోహిత్,నజీర్,పంచ రెడ్డి చరణ్,వరుణ్ కిర్లోస్కర్. దత్తాత్రేయ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో నయా జోష్

**-బీఆర్ఎస్ లోకి పెరిగిన వలసలు**

**-ఆర్మూర్ లో "కారు" హల్ చల్**

**-ఎన్నికల ప్రచారంలో ముందంజ**

**-హ్యాట్రిక్ గెలుపు దిశగా జీవన్ రెడ్డి**

ఆర్మూర్, నవంబర్11 (సూర్య న్యూస్):ఆర్మూర్ నియోజకవర్గ వర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్ మొదలైంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రత్యర్థులను చిత్తు చేస్తున్న ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎత్తుగడలు, కేసీఆర్, కేటీఆర్ సభల సక్సెస్, కాంగ్రెస్, బీజేపీలలో నైరాశ్యం వెరసి బీఆర్ఎస్ పార్టీలో సరికొత్త జోష్ కనిపిస్తోంది. ఈనెల 3వ తేదీన ఆర్మూర్ లో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు, 9వ తేదీన బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా మంత్రి కేటీఆర్ పాల్గొన్న ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు తండోప తండాలుగా తరలిరావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజం కలిగించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ,బీజేపీల నుంచి బీఆర్ఎస్ లోకి వలసలు విపరీతంగా పెరిగాయి. వివిధ ప్రజా, కుల సంఘాలు కూడా జీవన్ రెడ్డికి ఏకపక్షంగా మద్దతు ప్రకటిస్తూ తీర్మానాలు చేస్తున్నాయి. ఈ పరిణామాలతో ప్రధాన ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు బెంబేలెత్తు తున్నాయి. ఆర్మూర్ లో హల్ చల్ చేస్తున్న "కారు" జోరును అడ్డుకునే మార్గం కనిపించక ప్రత్యర్థులు డీలాపడిపోయారు. ఇదిలావుండగా జీవన్ రెడ్డి వినూత్న రీతిలో ప్రజలకు మరింత చేరువయ్యే ఎత్తుగడలతో ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ప్రతీ రోజూ మూడు గ్రామాలలో ప్రజాఆశీర్వాద సభలు నిర్వహించడంతో పాటు గడపగడపకల్లి తనను మళ్లీ దీవించాలని అర్థిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ప్రజా ఆశీర్వాద సభ ద్వారా ఆ గ్రామానికి ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రగతి నివేదికలు ప్రజల ముందు పెడుతున్నారు. ఇన్ని పనులు చేసింది నిజమా?,కాదా?,ఇవి తెచ్చింది ఎవరు?,ఇచ్చింది ఎవరు? అని ప్రశ్నిస్తున్నారు. దీనికి ప్రజలు స్పందిస్తూ తమ గ్రామాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందింది నిజమని, ఈ అభివృద్ధి పథకాలు తెచ్చింది జీవనన్న, ఇచ్చింది కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తుండడం బీఆర్ఎస్ శ్రేణులను మరింత ఉత్తేజపరుస్తోంది. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కులాలకు జీవన్ రెడ్డి నిర్మించిన ఫంక్షన్ హాళ్లలో ఆయా కులాల ఆత్మీయ సమ్మేళనాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ జీవన్ రెడ్డికే మళ్లీ ఓట్లు వేస్తామని తీర్మానాలు చేస్తున్నారు. జీవన్ రెడ్డితో పాటు ఆయన సతీమణి రజితారెడ్డి కూడా అవిశ్రాంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ జీవన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని కోరుతున్నారు. వీరి ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడం ప్రత్యర్థులకు మింగుడు పడకుండా ఉంది. కాగా అంకాపూర్ లోని జీవన్ రెడ్డి నివాసంలో ప్రతీ రోజు పార్టీలోకి చేరికల జాతర సాగుతోంది.హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకు పోతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున క్రేజ్ రావడానికి వెనుక పదేళ్లుగా ఆయన పడుతున్న శ్రమ ఉంది. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజు నుంచి ఇల్లు వాకిలి వదిలేసి నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గ అభివృద్ధికి



ఇతోధికంగా నిధులు సాధించడంలో ఆయన సఫలీకృత మయ్యారు. ఇప్పటికే దాదాపు 3వేల కోట్ల రూపాయలతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు.

నియోజకవర్గంలో 62 వేల మందికి రూ.2016, రూ.4016 చొప్పున ఆసరా పెన్షన్లు అందుతున్నాయి. అయితే అర్హులైన వారందరికీ పెన్షన్లు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

62 వేల మందికి రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందుతోంది. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ చౌరస్తాలను సుందరీకరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా జీవన్ రెడ్డి అన్ని కులాలతో సఖ్యత గా ఉండడం ఆయనకు కలిసొచ్చింది. తనమన బేధం లేకుండా నియోజకవర్గంలోని అన్ని కులాలకు అవసరమైన భూములిచ్చి సంఘాల భవనాలు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేశారు.

ఆర్మూర్ పట్టణంలో వివిధ కులాలకు 17 ఫంక్షన్ హాళ్ల నిర్మాణం పూర్తి చేశారు.

ముఖ్యంగా సిద్ధులగుట్ట కు రూ. 20కోట్లతో ఘాటు రోడ్డు వేయించడమే కాక సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. సిద్ధులగుట్టను దేశంలోనే అద్భుతమైన శివాలయంగా, పర్యాటక స్థలంగా తీర్చి దిద్దడంలో జీవన్ రెడ్డి నిర్వహించిన పాత్ర ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచిపోయింది.రూ. 120 కోట్లతో పంచగూడ వంతెన కట్టించి నిజామాబాద్-నిర్మల్ జిల్లాల మధ్య దూరం తగ్గించడం ద్వారా ప్రజల మనసు గెలుచుకున్నారు. నియోజకవర్గమంతా రూ. 500 కోట్లతో రోడ్లు వేయించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. ఆర్మూర్- నిజామాబాద్, నిజామాబాద్- మాక్లూర్ కు రోడ్డు, ఆర్టీసీ, ఆలూరు, వెల్మల్, నందిపేట్ సహ 11 బైపాస్ రోడ్ల నిర్మాణం, ఆర్మూర్ కు వంద పడకల ఆసుపత్రి సాధించడం, అనారోగ్యంతో బాధపడుతున్న 25వేల మందికి పైగా బాధితులకు మెరుగైన వైద్యం కోసం సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు చేయించడం, మరో అయిదు వేల మందికి ఎల్ వోసీ చెక్కులు ఇప్పించి వారి ప్రాణాలు కాపాడడం తన దగ్గరకు ఎవరైనా వచ్చి అడిగిన వెంటనే ప్రయివేటు ఆసుపత్రులలో డిస్కౌంట్ ఇప్పించడం,

ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్ గా మార్చడం,

కొత్తగా డొంకేశ్వర్, ఆలూరులను మండలాలుగా ఏర్పాటు చేయించడం వంటివి ప్రజల్లో జీవన్ రెడ్డి ఇమేజ్ పెరగడానికి దోహదపడ్డాయి. ఈ నేపథ్యంలో మంచి ఊపు మీదున్న బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి దూకుడును ఎలా అడ్డుకోవాలో వశపడక ఆయన ప్రత్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

# అభివృద్ధి చేసిన నాయకునికే పట్టం కట్టండి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 11(సూర్య మేజర్న్యూస్): మీ నియోజకవర్గాన్ని, మీ మండలాన్ని, మీ గ్రామాన్ని అభివృద్ధి చేసిన నాయకునికే మీరు పట్టం కట్టాలని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు సూచించారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పోతంగల్ మండలం సుంకిని, కొల్లూరు, పీఎస్సార్‌నగర్, సోంపూర్, టాక్లీ, హెగ్డోలి, భాకరఫారం, కారేగాం, చేతన్ నగర్, హంగర్గా ఫారం, తిర్మలాపూర్ గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జహిరాబాద్ ఎంపీ బీబీపాటిల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్, ఆయా మండలాల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా గత పది సంవత్సరాలలో గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఇందులో భాగంగా పోచారం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అయిదేళ్ళకోసారి ఎన్నికలు వస్తుంటాయి. పోటీ చేసే నాయకులు ప్రచారానికి వస్తారు. అయితే మన గ్రామాలను ఎవరు అభివృద్ధి చేశారు, మనకు ఏ ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి అనేది ప్రజలు ఆలోచన చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు రాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత గ్రామాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు వస్తున్నాయి. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మనకు కనబడే దూరంలో పక్కనే మహారాష్ట్ర ఉన్నది. తెలంగాణ లో రైతుబంధు ద్వారా ఎకరాకు పదివేలు ఇస్తున్నాం మహారాష్ట్ర లో రూపాయి లేదన్నారు. తెలంగాణ లో 24 గంటల కరంటు ఉన్నది. పక్కన మహారాష్ట్ర లో ఏడెనిమిది గంటలే. తెలంగాణ లో రైతులు పండిరచిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. మహారాష్ట్ర లో ధాన్యం కొనే దిక్కు లేక నష్టాలకు ప్రవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. దురదృష్టవశాత్తు రైతు మరణిస్తే ఆ కుటుంబానికి అయిదు లక్షల రూపాయల రైతుబీమా అందిస్తున్నాం. మహారాష్ట్ర లో రైతులకు బీమా లేదు. తెలంగాణ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు వస్తుంది. పక్కన మహారాష్ట్ర లో కిలోమీటర్లు నడుస్తూ నెత్తిన బిందె పెట్టుకుని మోస్తున్నారు. ఇక్కడ పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా లక్షా నూటపదహార్ల రూపాయలు ఇస్తున్నాం. పక్కన మహారాష్ట్ర లో రూపాయి లేదు. న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ తెలంగాణ లో మాత్రమే ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అందుకుంటున్న లబ్ధిదారులు అందరూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓట్లు వేస్తే ప్రత్యర్ధులకు డిపాజిట్లు రావన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో మెజారిటీ



ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ప్రాధాన్యత ఇస్తూ కావలసిన చర్యలు తీసుకుంటున్నాం. నియోజకవర్గంలో మొత్తం లక్షా యాభైవేల ఎకరాల సాగు భూమి ఉన్నది. ఇందులో లక్ష ఎకరాలు నిజాంసాగర్ ఆయకట్టులో ఉన్నది. చివరి ఎకరాకు కూడా నీళ్ళు అందించడానికి రూ. 150 కోట్లతో నిజాంసాగర్ కాలువలను ఆధునీకరించాం. 25,000 ఎకరాలు మంజీర నదిపై ఎత్తిపోతల పథకాల కింద సాగవుతుంది. మిగిలిన 25,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి రూ. 200 కోట్లతో సిద్దాపూర్ రిజర్వాయర్, రూ. 150 కోట్లతో జాకోర-చందూరు ఎత్తిపోతల పథకం నిర్మిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో సాగునీటికి ఇబ్బందులు లేకుండా గోదావరి జలాలను నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి తీసుకువస్తున్నాం. ఇప్పటికే కొండపోచమ్మ సాగర్ ద్వారా అవసరమైనప్పుడు గోదావరి నీళ్ళు వస్తున్నాయి. రోజకు అయిదువేల క్యూసెక్కుల నీరు రావడానికి రూ. 1500 కోట్లతో మల్లన్న సాగర్ నుండి కాలువ, సొరంగం తవ్వుతున్నామన్నారు. మంజీర నదిలో నీళ్ళు వృదాగా పోకుండా రూ. 150 కోట్లతో నాలుగు చెక్ డ్యాం లు నిర్మిస్తున్నాం. మంజీర నదిపై చిన్న ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయించాను. వీటితో నియోజకవర్గంలోని ప్రతి గుంటకు సాగునీరు అందుతుంది. %దీ%=%రీ% పార్టీ మేనిఫెస్టో ప్రకారం ప్రస్తుతం ఉన్న రూ. 2016 పెన్షన్ ను నూతన ప్రభుత్వంలో రూ. 3016 లకు పెంచుతాం. తదుపరి ఏటా రూ. 500 పెంచుతూ రూ. 5016లు అందిస్తాం. వికలాంగులకు ప్రస్తుతం ఉన్న రూ. 4016 లను ఎన్నికల తరువాత వెంటనే రూ. 5016 లకు తదుపరి రూ. 6016 లకు పెంచుతామని తెలిపారు. పెన్షన్ అందని మహిళలకు కొత్త ప్రభుత్వంలో సౌభాగ్యలక్ష్మీ పథకం కింది రూ. 3016 లు పంపిణీ చేస్తాం. గతంలో అవసరమైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేశాను, కట్టుకున్నారు. మిగిలిన పేదలకు మూడు లక్షల రూపాయల గృహలక్ష్మీ పథకంలో ఇంటిని మంజూరు చేస్తాను. స్వంత స్థలం లేని పేదలకు ప్రభుత్వ స్థలం ఇచ్చి అందులో గృహలక్ష్మీ ఇంటిని మంజూరు చేస్తాను. బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందన్నారు. భూమి ఉన్న రైతులకు ప్రస్తుతం 5 లక్షల రైతుబీమా అమలు చేస్తున్నాం. అదేవిధంగా భూమి లేని నిరుపేదలకు కూడా 5 లక్షలతో కేసీఆర్ భీమా-పేదలకు దీమా ప్రారంభిస్తాం. రైతులకు పంట పెట్టుబడి కోసం ప్రస్తుతం ఏటా ఎకరాకు రూ..10,000 లు రైతుబంధు డబ్బులు వస్తున్నాయి. ఎన్నికల తరువాత రూ.12,000 కు తదుపరి రూ. 16,000 లకు పెంచుతాం. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ.

రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. అసైన్డ్ భూములపై నియంత్రణ ఎత్తివేసి అమ్మకాలు, కొనడానికి వీలు కల్పిస్తాం. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే దమ్ము ఉన్న, సమర్ధుడైన, పరిపాలన దక్షుడైన కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి ఉండాలి. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయలేక చేతులెత్తేసింది. ఇప్పుడు మన తెలంగాణ రాష్ట్రంలో ఆరు హామీలంటూ మోచేతికి బెల్లం పెట్టి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసగాళ్ళతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. టిక్కెట్లు అమ్ముకునే దొంగ రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదికో ముఖ్యమంత్రి. పదవి కాపాడుకోవడమే తప్ప పరిపాలన ఉండదు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ళయింది. ఏం చేసింది. రైళ్ళను, విమానాలను, ప్రభుత్వ రంగ సంస్థలను అంబాని, ఆదానికి అమ్మడమే చేసింది. కాంగ్రెస్, బిజేపి లకు చేసింది చెప్పుకోవడానికి ఏమి లేదు. అదే బీఆర్ఎస్ ప్రభుత్వం వందల పథకాలు ఇచ్చింది. ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు ఎదురుగా మనకు అగుపడుతున్నాయి. గ్రామాలలో మీరు అడిగిన అన్ని పనులు చేశాను. ఒక్కో గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేయించాను. మన దగ్గర నాపై పోటి చేయడానికి నాయకులు లేక బిజెపి నిజామాబాద్ నుండి కాంగ్రెస్ ఎల్లారెడ్డి నుండి గతంలో ఓడిపోయిన వాళ్ళను బాన్సువాడ కు పంపించారు. నేను ఇక్కడే పుట్టిన, ఇక్కడే పెరిగిన, బతికినంత కాలం ఇక్కడే ప్రజల మద్యనే ఉంటాను.

అందరూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పోచారం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో భాగంగా టాక్లి గ్రామ బీజేపి పార్టీకి చెందిన ఉప సర్పంచు దివిటి బలిరామ్ పోచారం శ్రీనివాసరెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

## డివిజన్ లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయన







కలెక్టరేట్ నవంబర్ 11 (సూర్య న్యూస్)శనివారం 23 వ డివిజన్ లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశం లో మోదీ ప్రభుత్వాన్ని ప్రపంచ దేశాలు సైతం మేచ్చుకుంటున్నాయి అన్నారు అటువంటి ప్రభుత్వాన్ని తెలంగాణ లో కూడా రావాలంటే ప్రజలు అందరు కమలం పువ్వు కి ఓటేసి నన్ను నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం లో భారీ మెజార్టీ తో గెలిపించాలనీ కోరారు ఈ సందర్భంగా ప్రజలంతా స్వచ్చందగా ముందుకు వచ్చి పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు మంగల హారతిలతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,23 వ డివిజన్ నాయకులు ఎర్రకుంట లక్ష్మణ్, అంతరెడ్డి హరీష్ రెడ్డి, శ్రీపాల్ చారి, సుధా డివిజన్ వాసులు పాల్గొన్నారు

## ఎడపల్లి మండలంలో ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా ప్రచారం.



### ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు...

ఎడపల్లి, నవంబర్ 11(సూర్య న్యూస్)ఎడఎడపలి మండలంలోని అంబం, ఏఆర్పి క్యాంపు, బ్రాహ్మణ పల్లి గ్రామాలలో బిఆరెస్ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక జడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్, ఎంపీపీశ్రీనివాస్, మండల అద్యక్షుడు శ్రీరాం తో పాటు పలువురు నాయకులతో కలిసిఅయేషా ఫాతిమా బిఆరెస్ పథకాలు వివరించారు. బిఆరెస్ ప్రభుత్వం మహిళలకుపెద్ద పీఠ వేసిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గృహ లక్ష్మి వంటి పథకాలు మహిళలకోసం ప్రవేశ పెట్టిందని తెలిపారు. బిఆరెస్ ఎమ్మెల్యేషకీల్ కు మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు.

## బీజేపీ లో పలువరు చేరికలు.



భీమ్‌గల్ ,నవంబర్11( సూర్య న్యూస్)భాంత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పాలనకు ఆకర్షితులై భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు మరియు యువకులు శనివారం అన్నపూర్ణమ్మ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరుతున్న శుభసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బాల్కొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఏలేటి అన్నపూర్ణమ్మ
కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా శ్రీమతి ఏలేటి అన్నపూర్ణమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్, మండల అధ్యక్షులు మూలిగే మహిపాల్, వేణు, నాగార్జున్ రెడ్డి, లింబన్న, సుధాకర్, గంగాధర్, కంటమ్ శేఖర్, తక్కూరి సాయిరెడ్డి, వెంకటేష్, ఆదిత్య బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27 డివిజన్ లో అర్బన్ ఎం ఎల్ ఎ గణేష్ గుప్తా ఇంటిఇంటికి ప్రచారం.



నిజామాబాద్ టౌన్ ,నవంబర్ 11 (సూర్య న్యూస్)శనివారం 27 డివిజన్ లో అర్బన్ ఎం ఎల్ ఎ బిగాలా గణేష్ గుప్తా మరియు మేయర్ దండు నీతూ కిరణ్ డివిజన్ లో ఇంటి ఇంటికి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు, పథకాలు మరియు ఎం ఎల్ ఎ గా తను చేసినా అభివృద్ధి పనులను వివరిస్తూ ఈ నెల 30 న జరిగే ఎన్నికలలో మళ్ళీ కారు గుర్తు కె ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమం లో సత్య ప్రకాష్ కాలనీ కి చెందిన మెగా శ్రీనివాస్, అంబటి శ్రీనివాస్,డి జి గోవింద్, అరవీంద్ సింగ్,బి అర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పోచారం



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 11(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు శనివారం ఒక ప్రకటన ద్వారా దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు దివ్వెలతో చీకటిని పారద్రోలేది దీపావళి అన్నారు. వెలుగులు పంచే దీపావళి ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పండగను తగు జాగ్రత్తలతో కుటుంబ సభ్యులందరూ ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# అందర్నీ కలుపుకొని కాంగ్రెస్ జెండా ఎగరేస్తా



### .. ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

### .. గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు కేటాయించింది

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 11(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ నియోజకవర్గంలో అందరిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తానని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి స్పష్టంచేశారు. శనివారం బీర్కూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాన్సువాడలోనే నివాసం ఉంటానని , నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానాని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004లో ఎన్నికల్లో స్థానికేతరుడ్కెన బాజిరెడ్డి గోవర్ధన్ బాన్సువాడ ఎమ్మెల్యేగా విజయం సాధించారని, నియోజకవర్గం కార్యకర్తల ఉత్సాహం పట్టుదల చూస్తుంటే అదే పునరావృతం అవుతుందని అన్నారు. నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ నేత కాసుల బాలరాజ్ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయనకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఇటీవల తనతో పాటు పార్టీలోకి వచ్చిన మల్యాద్రి రెడ్డి, ఇతర నాయకులను కలుపుక పోయి నియోజకవర్గంలో పార్టీ జెండాను ఎగరవేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నియోజవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పోలీసులు ధర్మం, అధర్మాలను న్యాయంగా రక్షించాలని, కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, వారికి తాను అండగా ఉంటానన్నారు. బాన్సువాడ నియోజకవర్గం 9 మండలాలను కలుపుకొని ఒక మున్సిపాలిటీ, అందమైన నియోజకవర్గంగా పచ్చని పంటలు మంచి మనసున్న ప్రజలు ఈ నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఉద్యమకారులను బయటికి పంపించే మనస్తత్వం కేసీఆర్‌ది, ఎవరైతే ఎదిరిస్తారో వారిని దగ్గరకు తీసుకోవడం ఆయన అలవాటని ఏనుగు రవీందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ చేస్తానని ప్రకటించి ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంగా చేయడం జరుగుతుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలకే టికెట్లను ఇచ్చిందని ఇందులో 100% బీసీ, ఎస్సీ, ఎస్టీ, లను అందర్నీ కలుపుకు పోతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యే కూడా ప్రశ్నించే హక్కు లేదని కేవలం హరీష్ రావు కేటీఆర్ కవితలకే ఆ అవకాశం ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజల మేలు కోరే కాంగ్రెస్ అభ్యర్థిగా చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ సింగ్ రాథోడ్, కూని పూర్ రాజిరెడ్డి, ఎలమంచిలి శ్రీనివాస్, ప్రతాప్ సింగ్, వెంకటరామిరెడ్డి, మాసాని అనిల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, నసురుల్లాబాద్ గ్రామ సర్పంచ్ అరిగే సాయిలు, తూం సాయ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ లో చేరిన గేంట్యాల బొట్టు వెంకటేష్.





ఇందూర్, నవంబర్ 11 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరానికి చెందిన %దీ=హా% నాయకులు గే%శీ%ట్యాల (బొట్టు )వెంకటేష్ మరియు అతని కార్యకర్తలు 300 మందితో కలసి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పథకాలకు అక్కార్షితులై బీజేపీ లో కి రావడం సంతోషంగా ఉందన్నారు %దీ=హా% పాలనా లో కష్టపడినా ఏ ఒక్కరికి కూడా ఫలితం దక్కలేదని అన్నారు %ఎతీం% కి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ది చేప్తారని అన్నారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నేను బీజేపీ లోకి రావడం తో నా సొంత ఇంటికి వచ్చినట్టు ఉందని అన్నారు కొన్ని కారణాల వాళ్ళ %దీ=హా% లో కి వెళ్లిన నాకు సమూచిత స్థానం లేదన్నారు అందుకే ఈ రోజు బీజేపీ లోకి రావడం జరిగింది అన్నారు బీజేపీ అభ్యర్థి సూరన్న గెలుపు కోసం నిరంతరం పనిచేసి అన్న గారిని భారీ మెజార్టీ తో గెలిపించుకుంటాం అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు పడిగేలా వెంకటేష్,కార్పొరేటర్ మెట్టు విజయ్,కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భరత్ భూషణ్, పంచారెడ్డి శ్రీధర్, టెంట్ హౌస్ శ్రీనివాస్, మురళి కృష్ణ, కంతెం శ్యామ్, బద్దం కిషన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లోకి సావేల్ సర్పంచ్



భీమ్‌గల్,నవంబర్11 (సూర్య న్యూస్)మెండోర మండలం సౌల్ గ్రామ సర్పంచ్ నేల్ల లావణ్య- లింగన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారితో పాటు ఒడ్డెం నడ్పన్న, గొల్ల బక్కన్న, రత్నపురం సంతన్న
వారందరికీ కండువా కప్పి ముత్యాల సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు నరేందర్ గౌడ్, హనుమ గౌడ్, అంజ గౌడ్, జగదీష్ గౌడ్ నవీన్ గౌడ్ నిజాం జగదీశ్వర్ గౌడ్, హనుమ గౌడ్, నాగగౌడ్ మరో 50 మంది చేరారు.వాడి గ్రామం నుండి బొల్లి మధు, ఎల్లుల ప్రశాంత్ పెద్దోళ్ల శ్రీనివాస్ ఖర్చు మనోజ్, అంకం కళ్యాణ్, శ్రీకాంత్ ,అంకం భోజన్న, మండలి భోజన్న ,శ్రీనివాస్, గోలి రోహిత్, గోలి వికాస్, గోలీ తరుణ్, గోలి సందీప్,బొల్లి వెంకట్, కొమిరి పోశెట్టి, పసుపుల వెంకట్ తదితరులు చేరారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కేత్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిగల అవినీతిని అంతం చేయడమే మా మేనిఫెస్టో

**బీజేపీ అర్బన్ అభ్యర్థి**

**దన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ ,నవంబర్ 11 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లోని వినాయక్ నగర్ 23 వ డివిజన్ లో ఇంటి ఇంటి ప్రచారం ముగించుకొని అక్కడే తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దన్ పాల్ సూర్యనారాయణ గారు మాట్లాడుతూ నేను సవాలు విసిరి 24 గంటాల సమయం గడిచిపోయిన స్పందించే తిరిక లేదా మిస్టర్ దేవలప్మెంట్ బిగల కి అని సూటిగా ప్రశ్నించారు మిస్టర్ దేవలప్మెంట్ నా జీవితం లో సంపాదించింది సక్రమంగా కష్టపడి సంపాదించినా నీలాగా కబ్జాలు చేసి కాదు గత 4 సంవత్సరాల క్రితం మా కార్పొరేటర్ కుటుంబానికి నువ్వు క్షోభ కి గురిచేస్తే ఆనాడు వాళ్ళు దసరా చేసుకోలేదు నేను నీ చిట్టా విప్పుతే నువ్వు దీపావళి చేసుకోవు కానీ మాకు సంస్కారం ఉంది కనుకే 13 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు నీల కంటేశ్వర ఆలయం ముందు టెంట్ వేసుకొని కూర్చుంటా నువ్వు అక్కడి కి రా అని సవాలు విసిరారు అదే విదంగా పాత కలెక్టర్ కార్యాలయం మరియు ప్రెస్ క్లబ్ దగ్గర స్థలాలు కూల్చారు కానీ కట్టడాల సంగతి ఏమైంది అని ప్రశ్నించారు ప్రభుత్వ ఉద్యోగుల సమయానికి జీతాలు ఇవ్వని ప్రభుత్వం మీది యువకుల కి పట్టించుకున్న పాపాన పోలేదు వాళ్ళు ఉసురు తగిలి మీ ప్రభుత్వం కూలిపోతుంది నగరం లో 50 మంది నీ బాధితులు ఉన్నారు నువ్వు ఇంకా నీతి మాటలు మాట్లాడ్తున్నావా 13 వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు ప్రతి చౌరస్తా లో నీ అవినీతి పై మాట్లాడుత నేను కబ్జా చేసింది ఉంటే 10 ఇంతలు నిజామాబాదు అర్బన్ అభివృద్ధి కోసం ఖర్చుపెడ్తా అని మరోసారి తెలియచేశారు కొంత మంది రాసిస్తే దాన్ని చదివి బిగల నాన్ లోకల్ అనిపించుకున్నారు అన్నారు అతని కి ఏక్కడ ఎం ఉందొ కూడా అవగాహనా లేదన్నారు నేను పక్క లోకల్ అని అన్నారు నా ప్రజల కోసం నేను ఏదైనా చేయడానికి సిద్ధం ఈ సమావేశం లో ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,23 వ డివిజన్ నాయకులు ఎర్రకుంట లక్ష్మణ్, అంత రెడ్డి హరీష్ రెడ్డి, సుధా మాటూరి, శ్రీపాల్ చారి,జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జోరుగా..గులాబీ పార్టీకి తిరుగులేని మద్దతు.





**కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలు**

**కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే**

**సిరికొండ మండలంలో జోరుగా సాగిన ప్రచారం..**

**ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

నిజామాబాద్ ,నవంబర్ 11( సూర్య న్యూస్)నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోరుగా సాగుతున్నది. రూరల్ నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. ఊరూరా తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని, అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన ప్రగతి పనులు, ప్రజా సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల్లోకి వెలు న్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పలువురు కాంగ్రెస్ బిజెపి మరియు ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతూ మద్దతు తెలుపుతున్నారు...గ్రామ గ్రామాన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రజానీకం సైతం అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నది.. దీంట్లో భాగంగా నేడు సిరికొండ మండలం సర్పల్లి తాండ, పెద్ద వాల్గొట్, పోత్నూర్, చిన్న వాల్గొట్,నర్సింగ్ పల్లి,న్యావనంది,నారాయణ పల్లి, జంగిలోడి తండా, జగదాంబ తండా,కుర్దుల్ పేట్,మైలారం, గ్రామాల్లో జోరుగా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు,సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలు,కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే, 50 ఏండ్లపాటు మనల్ని అరిగోస పెట్టిన కాంగ్రెస్ పార్టీని ఏ ఒక్కరూ నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీని బోధపెడుధం ప్రతిపక్ష కల్లబొల్లి మాటలు నమోదు, రాబోయే రోజుల్లో, ఎలక్షన్ తర్వాత ప్రతి ఒక్కరికి పెన్షన్, విడతలవారీగా 5 వేలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచనుంది, రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇలా చెప్పుకుంటూ పోతే 365 సంక్షేమ పథకాలు అమలు చేసింది రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కడాకు నోటు లెక్క... చిల్లర కోసం వంగితే.. కడకు నోటు పడిపోతుంది. చిల్లర మనకు అవసరమా..? ప్రజలు ఆలోచించాలి..? బాజిరెడ్డి అనే వ్యక్తి ప్రజల మనిషి... ప్రజల కోసం అనునిత్యం 24 గంటలు పని చేసే వ్యక్తి కావాలా... మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే.. పనిచేయని పనికిమాలిన ప్రతిపక్ష నాయకులు కావాలా...? గ్రామాల్లో వచ్చే ప్రతిపక్ష నాయకులను నిదియ్యండి.. ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమే. 10ఏండ్లుగా అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వచ్చాక చేపట్టే కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారాయని, ఒకప్పుడు గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదు, తాగడానికే నీళ్లు ఉండేవి కాదు, పశువులకు గడ్డి కూడా దొరకపోయేదని.. ఇప్పుడూ ఏ గ్రామంలో చూసిన పచ్చని పంట పొలాలు, నిండుగా ఉన్న చెరువులతో కళకళలాడుతున్నాయని గుర్తు చేశారు. గ్రామాల్లో పెద్దఎత్తున సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దయవల్ల మంత్రి పదవి వస్తుందని ఆయన పేర్కొన్నారు అనంతరం ఇంకా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సిరికొండ మండల ఎంపీపీ సంగీత రాజేంద్ర , జడ్పిటిసి మాన్సింగ్ నాయక్ , పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ , మరియు టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యంగా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు కార్యకర్తలు సీనియర్ నాయకులు మహిళలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీలోకి బీజేపీ. బి ఆర్ యస్ నాయకులు భారీ సంఖ్యలో చేరిక.

ఆర్మూర్, నవంబర్ 11 (సూర్యా న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బి ఆర్ ఎస్. బి జె పి నాయకులు కార్యకర్తలు తమ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను ఆర్మూర్ మండల కొమన్ పల్లి గ్రామానికి చెందిన వారిని నేను లోకల్ ఈ ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెనీ పేస్టో లో గల ఆరు పథకాలు అమలు చేస్తామని. గత పది సంవత్సరాలుగా ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ నా జీవిత లక్ష్యం. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నాకంటూ ఆరు సంవత్సరాల పసిపిల్ల వాడి నుండి 100 సంవత్సరాల కురవృద్ధుడి వరకు తెలిసిన వ్యక్తిని.నాకు అధికారం లేకుండానే గ్రామల లో నేను చేసిన సేవలు లెక్కలేవని..ప్రజలు అధికారం ఇస్తే ఇంకా మరిన్ని సేవలు చేసుకోవడానికి భాగ్యవంతుడు నైతానని. మీలో ఒకడిగా ఉంటానని. ప్రతిపక్షాలు ఓటు కోసం మోసపూరితమైన మాటలు చెప్తారని. వారి మాటలను నమ్మి మోసపోవద్దని . ప్రజా ఆయుధం ఓటు. నాపై నమ్మకంతో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడు నా కుటుంబ సభ్యులే పాత కొత్త తేడ



లేకుండా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోల గల ఆరు పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని .కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసే విధంగా పనిచేయాలన్నారు.

**గత కాంగ్రెస్ పార్టీ అమ్ముడు పోయాడని. నేడు ఈ అభ్యర్థి కూడా అమ్ముడు పోతాడని దుష్ప్రచారం....**

పట్టణంలోని నవనాథ్ సిద్దుల గుట్ట వద్ద స్నానం చేసి తడి బట్టలతో శివాలయం సాక్షిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉంటానని ఎవరికి భయపడకుండా ఎలాంటి వారికి లొంగకుండా నా జీవితం కాంగ్రెస్ పార్టీకే అంకితం గెలుపు ఓటములు కూడా సహజంగానే తీసుకుంటానని అమ్ముడు పోయే వ్యక్తిని కాదని. నా జీవితంలో డబ్బు ముఖ్యం కాదని. ప్రజలకు సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలు నన్ను నమ్మి చేతు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తారని పూర్తిగా నమ్మకంతో ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేస్తున్నన్నారు. ప్రతిపక్ష ఆరోపణలకు ప్రజలు నమ్మకూడదని. వారికి ఓటమి భయంతో ప్రజల్లో లేనిపోని అనుమానాలు సృష్టిస్తున్నరు. 50 వేల పైచిలుకు ఓట్లతో గెలుపు ధీమాగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నందిపేట్ మాక్లూరు మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు